10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
సోమవారం 16 సెప్టెంబర్ 2024 పేజీలు 8

బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేకంగా అలంకరించిన బొజ్జ గణపతి..



- ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించిన కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..
- నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించాలని గణేష్ ఉత్సవ కమిటీకి కౌన్సిలర్ సూచన..
- కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించిన ఇందిరమ్మ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ..

-3లో

# గణపతి సన్నిధిలో... అన్నదాన కార్యక్రమం



కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించిన గణేష్ ఉత్సవ కమిటీ..



# ఎమ్మెల్సీ రాజు నివాసంలో... ఘనంగా వినాయక నిమజ్జనం

- నిమజ్జనంలో పాల్గొన్న మాజీ మంత్రులు హరీష్‌రావు, మల్లారెడ్డి..
- ఎమ్మెల్యేలు వివేకానంద, కృష్ణారావు.. పలువురు కార్పొరేటర్‌లు పాల్గొన్నారు..
- కార్పొరేటర్‌లతో కలిసి స్టెప్పులేసిన శంభీపూర్ రాజు..

-2 లో





**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 15:** దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతిని ఆదివారం మాజీ మంత్రులు, హరీష్ రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు

## అమ్మాయిలకు ఆత్మరక్షణగా.. మార్షల్ ఆర్ట్స్..



- దుండిగల్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ..
- పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన కౌన్సిలర్..
- బహుదూర్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మార్షల్ ఆర్ట్స్ జిల్లాస్థాయి బెల్ట్ పోటీ..
- జిల్లాల నుండి హాజరైన విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించిన కౌన్సిలర్ సత్యనారాయణ..

-2 లో

## కులమతాలకు అతీతంగా.. వినాయకునికి పూజలు



- హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో.. అన్నదాన కార్యక్రమం..
- కార్మికులు ఏర్పాటు చేసిన గణేషుని వద్ద అన్నదానం ప్రారంభించిన ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్..
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, సిఐటియు మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్..

-5 లో

# ఎమ్మెల్సీ రాజు నివాసంలో.. ఘనంగా వినాయక నిమజ్జనం..







- మొదటి పేజి తరువాయి

ఎరోళ్ళ శ్రీనివాస్, నందికంటి శ్రీధర్ తదితరులు సందర్శించారు.. ఈ సందర్భంగా అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పూజ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు శంభీపూర్ రాజు శాలువాలు కప్పి సత్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ దేవ దేవుడు మహాగణపతి ప్రజలందరినీ చల్లగా ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు.. అనంతరం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో కార్పొరేటర్లు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి శంబీపూర్ రాజు నృత్యం చేయగా కార్పేరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తదితరులు తమ నాయకునితో కలిసి తీన్మార్ డాన్స్ వేయడం అందరిని ఎంతగానో అలరింపచేసింది.. ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

# అమ్మాయిలకు ఆత్మరక్షణగా.. మార్షల్ ఆర్ట్సు..




కుంగ్‌ఫూ-కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన కౌన్సిలర్ సత్యనారాయణ..




- దుండిగల్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ..
- పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన కౌన్సిలర్..
- బహుదూర్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మార్షల్ ఆర్ట్సు జిల్లాస్థాయి బెల్ట్ పోటీ..
- జిల్లాల నుండి హాజరైన విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించిన కౌన్సిలర్ సత్యనారాయణ..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 15:** ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలకు ఆత్మరక్షణగా కుంగ్‌ఫూ-కరాటే, మార్షల్ ఆర్ట్సు విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ అన్నారు.. దుండిగల్ మున్సిపల్ బహుదూర్‌పల్లి 13వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో "వారియర్ మార్షల్ ఆర్ట్సు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బెల్ట్ పోటీ కార్యక్రమంలో కౌన్సిలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ పోటీలో పలు జిల్లాల నుంచి సంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల నుంచి విద్యార్థులు 250కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ ప్రశంసా పత్రాలు, బెల్ట్‌లను అందజేశారు.. దీనికి గ్రాండ్ మాస్టర్ ఎన్.పోచయ్య మాస్టర్ ఫౌండర్, డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జామినేర్ అండ్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ రెఫ్రీ, గ్రాండ్ మాస్టర్ మల్లేష్, శ్రీకాంత్ మాస్టర్, మరి కొందరు కరాటే, కుంగ్‌ఫూ మాస్టర్స్ నాగరాజు, తార, మురళీ, షాధుల్లా, విష్ణు, భవ్యాజ్ఞ, రాజు, హరిప్రసాద్ మహేష్ గౌడ్ రీషిత, సుప్రియ, వెన్నెల, వర్షిత, మాస్టర్స్ పాల్గొన్నారు.. కార్యక్రమాన్ని ఆర్గనైజేషన్ కె.మహేష్ గౌడ్ బ్లాక్ 2 బెల్ట్ డిగ్రీ సీనియర్ మాస్టర్‌ని అభినందించారు.. కార్యక్రమానికి హాజరైన 250 మంది విద్యార్థులకు

భోజనం, నీటి సౌకర్యాలను దుండిగల్ మున్సిపల్ బహుదూర్‌పల్లి 13వ వార్డు కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ సమకూర్చారు.. అందుకు గాను మార్షల్ ఆర్ట్సు నిర్వాహకులు ఆయనను అభినందించారు.. అనంతరం శాలువాతో సత్కరించారు..

# గణపతి సన్నిధిలో.. అన్నదాన కార్యక్రమం..





ఇందిరమ్మ కాలనీలో భక్తులతో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..

**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 15:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని వివిధ గణేష్ మండపాలను సందర్శించి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అన్నదానం కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.. పలు గణపతి ఉత్సవ కమిటీలు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.. కౌన్సిలర్ మాట్లాడుతూ వినాయకుని

నవరాత్రులు ఎలాంటి ఆటంకం లేకుండా, ప్రశాంతంగా ముగిశాయో..! నిమజ్జనం కార్యక్రమం కూడా భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా పూర్తిచేయాలని గణేష్ ఉత్సవ కమిటి సభ్యులకు సూచించారు.. ప్రతిఒక్కరూ ఆనందంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కామేశ్వరరావు, భూషణ్, లక్ష్మణ్, ప్రభాకర్, విక్రమ్, ఎల్లయ్య మరియు కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు..





# అరెకపూడి ఇంటిని బీఆర్ఎస్ కార్యకర్తలు ముట్టడించే అవకాశం... 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు

గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్న బీఆర్ఎస్

ఇటీవల కౌశిక్‌రెడ్డి-గాంధీ మధ్య సవాళ్ల పర్వం

తాజాగా గాంధీ ఇంటికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తారన్న సమాచారం

అరెకపూడి ఇంటి వద్ద భారీగా పోలీసుల మోహరింపు

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. దాదాపు 200 మంది పోలీసులు అప్రమత్తంగా ఉండి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన గాంధీని పీఏసీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. విపక్షాలకు దక్కాల్సిన ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ పదవిని అరెకపూడికి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ ప్రశ్నించింది. ఈ క్రమంలో ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు నడిచాయి. ఈ క్రమంలో కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ తన అనుచరులతో వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్రిక్తతలు తలెత్తడంతో పోలీసులు వారిని

అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తాజాగా, గాంధీ ఇంటికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు రానున్నారన్న సమాచారంతో పోలీసులు ఆయన ఇంటి వద్ద భారీగా మోహరించారు.



# వినాయక చవితి నవరాత్రి వేడుకలు..



కుత్బుల్లాపూర్ సూరారం గ్రామం లక్ష్మీ నగర్‌లో వినాయకుడిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు వారాల వినోద్ కుమార్, లక్ష్మీ నగర్ వాసులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లింగం, దానం ఇంద్రసేన గుప్తా, వేణుమాధవ్, సతీష్ కుమార్, రాజ్ కుమార్ ముదిరాజ్..

సూరారం న్యూ శివాలయ నగర్ వాసులు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని అన్నదానంలో వారాల వినోద్ కుమార్.. బస్తీ వాసులు డేవిడ్, రవికుమార్, రాజకుమార్ ముదిరాజ్..







సూరారం కాలనీ మైత్రి నగర్‌లోని గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత వారాల వినోద్ కుమార్.. మైత్రి నగర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, డి.రాజు బి.రమేష్, భాస్కర్, టీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్ ముదిరాజ్ మైసయ్య గౌడ్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు..



బౌరంపేట్ సింహపురి కాలనీ లోని వినాయకుని లడ్డు రూ.5.10 లక్షలకు దక్కించుకున్న వ్యాపార వేత్త సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం DRDA లో కలప అక్రమ రవాణా



హైదరాబాద్ పెన్ పవర్:ఖమ్మం ఐ=ఐూ కార్యాలయంలో దొంగచాటుగా కలప అక్రమ రవాణా చేస్తున్నారు. కొంతమంది దుండగులు అనధికారికంగా అధికారుల అండదండలతో వృక్ష సంపదను తరలిస్తున్నారు. ( సెప్టెంబర్ 15) ఆదివారం సెలవు కావడంతో .. ప్రభుత్వ అధికారులు దగ్గరుండి చెట్లను కొట్టిస్తూ తరలింపునకు సహకరిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నేల కూలిన చెట్ల మాటున మహా వృక్షాలను నరికి తరలిస్తున్నారు. అయితే ఈ ఘటనను వీడియో తీస్తున్న పాత్రికేయులను సైదులు అనే అటెండర్ మద్యం మత్తులో బెదిరించాడు.

# కులమతాలకు అతీతంగా.. వినాయకునికి పూజలు

## హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో.. అన్నదాన కార్యక్రమం..

## కార్మికులు ఏర్పాటు చేసిన గణేషుని వద్ద అన్నదానం ప్రారంభించిన ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్..

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, సిఐటియు మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 15:** జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్ హమాలి యూనియన్ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ప్రారంభించారు.. ముఖ్య అతిథిగా హాజరైన జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ పండుగలు అందరూ కలిసిమెలిసి సోదర భావంతో కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు.. జీడిమెట్ల హమాలి అడ్డాలో కుల మతాలకు అతీతంగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు.. పారిశ్రామిక ప్రాంతంలో దాదాపు 4 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయంగా భావిస్తున్నానని నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.. అనంతరం హమాలీ కార్మికులు ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్‌ని శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్, హమాలీ సంఘం నాయకులు స్వామి, దేవదానం, శ్రీనివాస్, శేఖర్, బోనాల కనకయ్య నరసింహారెడ్డి, కరుణాకర్, భాష, సుంకిరెడ్డి నర్సింలు మల్లారెడ్డి, సిఐటియు ఏఐటీయూసీ నాయకులు జి వెంకన్న, సైదులు హరినాథ్ రావు , రాములు తదితరులు పాల్గొన్నారు ..

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో జరపాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. సెప్టెంబర్ 17 న విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో .. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఎందుకు జరపడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ సమైక్యతా దినోత్సవం అంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటుందన్నారు. ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొనాలని తనకు ఆహ్వానం అందిందన్నారు. విమోచన దినోత్సవం అని పేరు మారిస్తే ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్తానని అన్నారు.విమోచన దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రతి ఒక్కరూ చూడాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజాం పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు, పోరాటాలు, మహిళల మీద జరిగిన దాడులు , పరకాల, బైరాన్ పల్లి, నిర్మల్ ఘటనలను ప్రజల కళ్లకు కట్టిన విధంగా ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. చాకలి ఐలమ్మ, కొమరం భీం, కొండా లక్ష్మణ్ బాపూజీ, ఎందరో నిజాం కు వ్యతిరేకంగా పోరాడారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా






తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరిపలేదన్నారు. విమోచన దినోత్సవానికి స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ .. ఆయన నిజాం మెడలు వంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించారన్నారు. నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన వీరుల చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. అప్పటి రజాకార్ల దళమే .. ఇప్పుడు ఎంఐఎం పార్టీగా ఆవిర్భవించిందన్నారు.

# సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ సొంత అవసరాలకు వాడుకున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**గాంధీభవన్ అంటే మాకు దేవాలయంతో సమానమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.సోనియా మా దేవత అన్నారు.సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ కుటుంబం తన కుటుంబ అవసరాలకు వాడుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని నా నియామకమే నిదర్శనమన్నారు. గతంలో కేసీఆర్ ఇబ్బంది పెట్టిన తీరును చూసి కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి .. ఇతర కాంగ్రెస్ నేతలు అందరూ కలిసి తనకు ప్రోత్సాహమిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం చాలా ఎక్కువ ఉందన్నారు. ఎవరు ఎప్పుడు విమర్శించుకున్నా.. ప్రజలకోసం అందరం ఏకమవుతామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గాంధీ భవన్ తో తనకు 40 ఏళ్ల విడదీయరాని సంబంధం ఉందన్నారు.
సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానన్నారు. రాజకీయాల్లో



విమర్శలు.. ప్రతివిమర్శలు సహజంగా ఉంటాయని అన్నారు. రాజకీయాల్లో పనిచేసేందుకు అవకాశం వచ్చేవరకు ఎదురు చూడాలన్నారు. పార్టీని నమ్ముకుంటే ఎప్పటికైనా న్యాయం జరుగుతుందన్నారు.
తాను పీసీసీ చీఫ్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పవర్ సెంటర్ అన్నారు.
ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు ముందుండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కొంతమంది సోషల్ మీడియాను సెన్స్ లేకుండా వాడుతున్నారని అన్నారు. తెలంగాణలో హైడ్రా ఏర్పాటు చేయడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెరువులు, కుంటలు, ఆక్రమణలకు గురయ్యాయని అన్నారు. అందుకే వరదలు వచ్చినప్పుడు ఇండ్లు మునుగుతున్నాయన్నారు.
ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గాంధీభవన్ ఉంటేనే ప్రభుత్వం ఉంటుందన్నారు. గాంధీభవన్ కు ప్రతివారం ఇద్దరు మంత్రులు రావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నెలకు ఒకసారి గాంధీభవన్ కు రావాలన్నారు. ప్రభుత్వం నడపడం అంటే ఆషామాషీ కాదని.. కేసీఆర్ మాదిరిగా ఫాంహౌస్‌లో ఉండి ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నడపడం లేదన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# ఇది సెమీ ఫైనల్స్ మాత్రమే.. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా ఫైనల్స్: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటి వరకు మనం సెమీ ఫైనల్స్ వరకే వచ్చామని.. 2029లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మనం ఫైనల్స్ అని సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.



పార్టీ కార్యకర్తలు పని చేసి మమ్మల్ని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా గెలిపించారు. ఇప్పుడు టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలను జెడ్పీసీలు, ఎంపీటీలు, సర్పంచులుగా గెలిపించాల్సిన బాధ్యత మాపై ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక నుంచి మహేశ్ కుమార్ కార్యకర్తలను సమన్వయం చేసి.. పార్టీని ముందంజలో నడిపిస్తారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ క్యాడర్ ఇదే ఉత్సాహంతో పని చేయాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
రేవంత్ రెడ్డి టీపీసీసీ పదవిని మహేశ్ కుమార్ గౌడ్ కు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ.. 'పీపీసీ చీఫ్ గా హైకామాండ్ ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చా. ఇంద్రవల్లి దలిత గిరిజన దండోరాతో సమరశంఖం పూరించాము. అధికారంలోని రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10లక్షల వరకు పెంచామన్నారు. వరంగల్ రైతు సంఘర్షణ సభతో రైతాంగానికి భరోసా ఇచ్చాం. రైతు రుణమాఫీ హామి ఇచ్చిన మాట ప్రకారం .. రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఎన్నో పోరాటాల
తర్వాత స్వరాష్ట్రం సాధించాము. పార్టీ పగ్గాలు చేపట్టిన దగ్గరి నుంచి పాదయాత్రలతో ప్రజల్లోకి వెళ్లాము. తుక్కుగూడ సభ వేదికగా ఆరు గ్యారెంటీలు హామి ఇచ్చాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటి అమలు కోసమే పని చేస్తున్నామని' సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఆగస్ట్ 15లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామా చేస్తా అన్న సన్నాసి ఎక్కడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం.. రూ.2లక్షల రుణమాఫీ చేసి, వ్యవసాయం అంటే దండగ కాదు పండగ అని నిరూపించామన్నారు.

# పార్టీకోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు.. దానికి ఇదే నిదర్శనం: భట్టి విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన మహేశ్ కుమార్ గౌడ్ కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతీ కార్యకర్తకు హైకమాండ్ నుంచి మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. అందుకు ఉదాహరణ మహేశ్ కుమార్ %ూజజ% పదవి దక్కడమే అని తెలిపారు. పీసీసీ పదవి బీసీ వ్యక్తికి ఇవ్వడం చాలా గర్వకారణంగా ఉందని భట్టి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని మహేశ్ కుమార్ గౌడ్ మరింత బలోపేతం సూచించారు. రాష్ట్రంలో లక్షలాది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను ముందుకు నడిపించాలని కోరారు.
గతంలో పది సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలో అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని, కేసులు పెట్టారని వాటన్నిటీ తట్టుకొని కష్టపడి పార్టీకోసం పని చేశారని ఆయన వివరించారు. అనేక పోరాటాలతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని ఒకటో తారీక జీతాలు ఇచ్చే స్థాయికి తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలు బొందపెట్టారు. ఫ్రీ బస్సు, ఫ్రీ కరెంటు ఇస్తున్నాం.. త్వరలో ఇందిరమ్మ ఇళ్లు కూడా ఇస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కోసం మహేశ్ చాలా కష్టపడ్డాడని.. ఆయనకు పీసీసీ పదవి దక్కడం చాలా సంతోషంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17తో బీజేపీకి ఏ సంబంధం
లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికే హోం మంత్రి అమిత్ షా ఏవో ప్రకటనలు చేసి.. సెప్టెంబర్ 17 హైదరాబాద్ లో సభలు పెడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1948 సెప్టెంబర్ లో హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేశారిని ఆయన అన్నారు. ఆ టైంలో బీజేపీ పార్టీ లేదని.. సెప్టెంబర్ 17తో బీజేపీకి సంబంధం లేదని ఉత్తమ్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడటంలో కూడా కాంగ్రెస్ పార్టీయే ప్రధాన పాత్ర పోషించిందని వివరించారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని... బీజేపీ వక్రీకరిస్తుంది : సీపీఐ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ..వారం రోజులుగా ( సెప్టెంబర్ 14 నాటికి) సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. నిజాం రాచరిక పాలనకు, కరుడు గట్టిన భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన... మహత్తర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ... వాస్తవ చరిత్రను చీకటి పొరల్లోకి నెట్టాలనుకుంటున్న బీజేపీ ఆటలు సాగనీయమని... సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటి నరసింహ అన్నారు. ప్రజలు తమ చేతికి దొరికిన కర్రలు, కట్టెలు, బరిసెలతో పోరాటం సాగించటం కష్టమని భావించిన... కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ పిలుపునిందుకొని వేలాదిమంది ప్రజలు భూస్వాములపై తిరుగుబాటు చేసి... వాళ్ళ చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారు. నిజాం సర్కార్... ప్రజా పోరాటాల ముందు తలవంచని పరిస్థితి ఏర్పడిందని.. అప్పటికే అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం పటేల్ సైన్యం ఎలాగైనా తెలంగాణ ప్రాంతాన్ని కమ్యూనిస్టుల చేతుల్లోకి పోనివద్దని.. కుప్పకూలే దశలో ఉన్న నిజాంతోని ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని అతనికి రాజ్ ప్రముఖ్ (గవర్నర్) పదవి ఇవ్వటమే కాకుండా ఆస్తులను, నష్టపరిహారాన్ని రాజభరణాలు, చెల్లించేలా ఆమోద పత్రాలు చేసుకున్నారన్నారు.

1956 వరకు గవర్నర్ గా ఉన్న నిజాం... బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు వల్ల హైదరాబాద్ సంస్థానానికి విమోచన జరిగిందనీ ఎలా చెబుతారో... సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు భాష్యాలు చెబుతూ... హిందూ ... ముస్లింలకు జరిగిన ఒక సంఘర్షణగా చిత్రీకరించే దుష్ప్రచారాన్ని... సిపిఐ పార్టీ ఎదుర్కొంటూ వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్తున్నదని వివరించారు.




దేశ స్వాతంత్ర పోరాటానికి, హైదరాబాద్ సంస్థానంలో జరిగిన భూస్వామ్య నిరంకుశ పాలనకు... ఏనాడు మద్దతు తెలపకుండా పాలకవర్గాలకు వత్తాసు పలికిన ఆర్ఎస్ఎస్ శక్తులు .. చరిత్రను కప్పిపుచ్చి ప్రజలు చేసిన త్యాగాలను చెప్పకుండా చేసే ప్రయత్నాలను ఎండగడతామని తెలిపారు. ఇటువంటి దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు వారి తప్పుడు విష ప్రచారం ను తిప్పి కొట్టాలని కోరారు. హైదరాబాద్ సంస్థానంలో సాగిన మహత్తరమైన ప్రజా పోరాట చరిత్రను సామాజిక మాధ్యమాల ద్వారా యువతలోకి తీసుకెళ్తామని చెప్పారు

# జగిత్యాలలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు బీభత్సం.. ఇద్దరు స్పాట్‌డెడ్



**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లాలో ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బీభత్సం సృష్టించింది. జగిత్యాల రూరల్ మండలం పోలస చౌరస్తా దగ్గర రెండు టూ వీలర్స్ ను ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన బైండ్ల లచ్చన్న అనే వ్యక్తి మనువడు మల్లికార్జున్(10), మనవరాలు శ్రీనిధి (13) తో ధర్మపురి నుండి తిరుగి వస్తున్నారు. అల్లిపూర్ లో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి లచ్చన్న మనువడు, మనుమరాలుని తీసుకెళు తున్నారు. టూ వీలర్ పై ప్రయాణిస్తున్న తాత బైండ్ల లచ్చన్న, మనుమరాలు శ్రీనిధి ఇద్దరు స్పాట్స్ లోనే మృతి చెందారు. మనుమడు మల్లికార్జున్ కు తీవ్ర గాయాలు అయ్యాయి ఆస్పత్రికి తరలించారు. లచ్చన్న మనవడికి గాయాల పాలైయ్యాడు. బస్సు ఓ బైక్ ను తొక్కుకుంటూ వెళ్ళడంతో మృతదేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. మరో బైక్ పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు పాలయ్యారు.. వారిని జగిత్యాల జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రవేట్ బస్సు డ్రైవర్ పరార్ కావడంతో ప్రయాణికుల వద్ద వివరాలు సేకరిస్తున్నారు పోలీసులు. హైదరాబాదు లోని అంబర్ పేట్ వైశ్య సంఘానికి చెందిన 54 మంది ట్రావెలర్ బస్సులో వేములవాడకు వచ్చి కొండగట్టు దర్శనం చేసుకున్నారు. అనంతరం ధర్మపురి వెళ్తుండగా ఈ ఘనట జరిగింది. పోలీసులు యాక్సిడెం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ద్వారా చేసిన వ్యాఖ్యలకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కౌంటరిచ్చారు.ఎవరు తెలివితేటలు చూపిస్తున్నారో ప్రత్యక్షంగా కనబడుతుంది. బీఆర్ ఎస్ పార్టీ కి చరెందిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తాను బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేను అని చెప్పారు.ఇతరుల విషయాన్ని మీరు తలదూర్చినట్లు మేం తలదూర్చం.. మీ పార్టీ అంతర్గత సమస్యల్ని మీరు పరిష్కరించుకోవాలని.. మా పార్టీపై నెపం వేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఎవరు తెలివిగలవారో ప్రజలే చెప్పారు అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడి ప్రజలంతా తెలంగాణ ప్రజలే.. వారందరినీ గౌరవిస్తాం.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్తామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ నను మరింత పెంచడానికి అందరం పాలు పంచుకోవాలని కోరారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేఝ్ ని కొన్ని ప్రతి పక్షాలు డెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎవరు ఏం చేసినా హైదరాబాద్ బ్రాండ ఇమేజ్ ని కాపాడుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**కూ సుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పనుల పురోగతిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పునరుద్ధరణ పనుల వేగం పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టిన పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సూచించారు. గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, అవసరమైన మేర అదనపు యంత్రాలు, షిఫ్టులవారీగా కార్మికులు పనిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు. కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# రాయదుర్గంలో రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి.. నలుగురికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాయదుర్గంలో ఆదివారం ( సెప్టెంబర్ 15) రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దుర్గం చెరువు దగ్గర బైక్ ను తప్పించబోయి ఆటో.. పక్కనే ఉన్న కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రత్నాభాయ్ (43) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్‌తో పాటు మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. దుర్గేశ్వరి అనే మహిళ పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. రత్నాభాయ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## కీసరలో ప్రైవేట్ ఆస్పత్రి నర్సు అనుమానాస్పద మృతి... కేసు నమోదు




**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని సరిత సుధాకర్ హాస్పటిల్ నర్స్ కావ్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం, గోల్లగూడెం గ్రామానికి చెందిన కావ్య 8 నెలలుగా సరిత సుధాకర్ ఆస్పత్రిలో నర్స్ గా పని చేస్తుంది.అకస్మాత్తుగా కావ్యకు జ్వరం రావడంతో డాక్టర్ సుధాకర్ ఆమెను ఇంటికి పంపారు. ఆ తరువాత రెండు రోజులకు గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కావ్య మృతి చెందింది. కీసర పోలీస్ స్టేషన్ లో కావ్య తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో .. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు.

## ఖైరతాబాద్ బడా గణపతి దర్శనంలో .. ఇబ్బంది పడుతున్న మహిళలు, వృద్దులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఖైరతాబాద్ బడా గణపతి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. గంట గంటకు పెరుగుతున్న భక్తుల రద్దీ పెరుగుతోంది. ఈ రోజు ( సెప్టెంబర్ 15) ఆదివారం.. స్వామివారి దర్శనానికి చివరి రోజు కావడంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. రద్దీని అదుపుచేయలేక పోలీసులు, ఉత్సవ కమిటీ చాలా ఇబ్బందులు పడుతున్నారు. విపరీతమైన రద్దీ కారణంగా మహిళలు..పిల్లలు.. వృద్దులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు రాత్రి 12 గంటల వరకు మాత్రమే స్వామి దర్శనానికి అనుమతి ఇస్తారు. మంగళవారం ( సెప్టెంబర్ 17) నిమజ్జనం అయినప్పటికి .. రేపు ( సెప్టెంబర్ 16) నిమజ్జన ఏర్పాట్లు చేస్తారు. భారీ గణపతి నిమజ్జనం కోసం విజయవాడ నుండి తీసుకవచ్చిన టస్కర్ కొనసాగుతున్న వెల్డింగ్ పనులుకొనసాగుతున్నాయి. బడా గణేష్ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. 17వ తేదీ శోభాయాత్ర అనంతరం.. హుస్సేన్ సాగర్ లో మహాగణపతి నిమజ్జనం జరగనుంది.

## బాలాపూర్ వినాయకుడిని దర్శించుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి


**హైదరాబాద్ పెన్ పవర్:**బాలాపూర్ వినాయకుడిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు బడంగ్ పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దంపతులు స్వాగతం పలికారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు.

# ఖైరతాబాద్ బడా గణేష్ దర్శనానికి బారులు తీరిన భక్తులు

రేపు శోభాయాత్ర, నిమజ్జనం

నిమజ్జనానికి మొదలైన ఏర్పాట్లు

సాయంత్రం రుద్రాక్షల పంపిణీ





**హైదరాబాద్ పెన్ పవర్:** ఖైరతాబాద్ బడా గణేశుడి దర్శనానికి చివరి రోజు.. ఎల్లుండి శోభాయాత్ర, నిమజ్జనం జరపనుండడంతో ఇవాల్టితో దర్శనాలు నిలిపివేయనున్నారు. నేటి అర్ధరాత్రి తర్వాత లంబోదరుడి దర్శనానికి అనుమతి ఉండదని అధికారులు, నిర్వాహకులు వెల్లడించారు. శోభాయాత్ర కోసం భారీ వాహనం ఇప్పటికే వచ్చిందని, వెల్డింగ్ పనులు చేపట్టామని వివరించారు. కాగా, చివరి రోజు ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఫ్యామిలీతోసహా వచ్చి బడా గణేశుడి దర్శనానికి బారులు తీరారు.భక్తులు పోటెత్తడంతో ఖైరతాబాద్ లో రద్దీ నెలకొంది. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్, టెలిఫోన్ భవన్ వైపు రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనానికి చివరిరోజు కావడంతో భక్తుల రద్దీకి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాట్లు చేశామని, ఎక్కడా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ రోజు సాయంత్రం బడా గణపతి మెడలో వేసిన లక్ష రుద్రాక్షలను పంచి పెట్టనున్నారు. సెప్టెంబర్ 17న మహాశోభాయాత్ర తర్వాత.. హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం జరగనుంది.

# జిట్టా ప్రజల మనిషి.. ఆయన లేని లోటు తీరనిది: గవర్నర్ దత్తాత్రేయ




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి ప్రజల మనిషి అని.. ఆయన లేని లోటు తీరనిదని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన జిట్టా దశదిన కర్మను ఇవాళ (సెప్టెంబర్ 15) యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆయన స్వగ్రామంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దత్తాత్రేయ జిట్టా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిట్టా మరణం నన్ను ఎంతగానో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం అంకితభావంతో పని చేసిన వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధితులతో విశేషంగా పోరాడిన వ్యక్తి జిట్టా అని గుర్తు చేశారు. పదవులు లేకపోయిన జిట్టా బాలకృష్ణ రెడ్డి ప్రజల మనసులలో నిలిచిపోయాడన్నారు. జిట్టా ఎంతో మంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని వ్యక్తి అని.. స్వంత డబ్బులతో తెలంగాణ ఉద్యమాన్ని నడిన గొప్ప వ్యక్తి జిట్టా అని ప్రశంసించారు. జిట్టా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆశయాల కొరకు మన అందరం కలిసి పని చేద్దామని ఈ సందర్భంగా దత్తాత్రేయ పిలుపునిచ్చారు.

# ఏలేరు కాలువకు గండి.. పూడ్చివేసేందుకు శ్రమిస్తున్న అధికారులు

మాకవరం మండలం రాచపల్లిలో కాలువ నుంచి వృథాగా పోతున్న నీరు

తరచూ ఇలాగే గండ్లు పడుతూ పంటపొలాలు నీట మునుగుతున్నాయని రైతుల ఆందోళన

శాశ్వత పరిష్కారం చూపాలంటూ డిమాండ్ చేస్తున్న రైతులు



**హైదరాబాద్ పెన్ పవర్:**వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్న ఏలేరు కాలువకు గండి పడింది. కాకినాడ జిల్లా మాకవరం మండలం రాచపల్లి వద్ద 10 అడుగుల మేర గట్టు తెగిపోయింది. దీంతో అండర్ టన్నెల్ నుంచి వరద నీరు స్థానిక గెడ్డలోకి వెళ్తోంది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న అధికారులు ప్రమాదం లేదని తేల్చారు. నీటి వృథాను అరికట్టేందుకు వెంటనే గండి పూడ్చివేత పనులు చేపట్టారు. గండి పడిన చోట ప్రొక్లెయిన్లతో ఇసుక మూటలను వేస్తున్నారు. రెండు, మూడు గంటల్లో గండిని పూడ్చేస్తామని చెప్పారు. ఏలేరు కాలువకు తరచూ గండ్లు పడుతూ తమ పంట పొలాలు నీట మునుగుతున్నాయని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి చేతికి అందివచ్చిన పంట నాశనమవుతోందని వాపోయారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.